అధ్యాయం – 3

# జీవిత బీమా న్యాయపరమైన సిద్ధాంతాలు

కాంట్రాక్టు అనునది చట్టబద్ధమైన ఒప్పందము, దీనికి అవసరమైనవి: 1 ) ప్రతిపాదన మరియు సమ్మతి, 2 ) మూల్యం లేదా ప్రతిఫలం లేదా పరిగణన, 3) ఇరుపక్షాల అంగీకారం (consensus ad idem), 4) ఉచిత స్వీకృతి, 5) ఇరు పార్టీల సామర్ధ్యం, 6) చట్టబద్ధము.

బీమాదారుని గురించిన మొత్తం భౌతిక సమాచారం బీమా సంస్థలకు తెలియదు. కనుక తనకి తెలిసినంత వరకు వాస్తవ సమాచారాన్ని సంపూర్ణంగా వెల్లడించాల్సిన చట్టపరమైన భాధ్యత ప్రస్తావనదారుకి ఉంది.

బీమా ఒప్పందంలో ఉబెరిమా ఫిడస్ ( Uberrima Fidus) అంటే అత్యంత విశ్వసనీయత ( Utmost Good Faith) ఉండాలి. సరైన మానసిక స్థితి లేని వారు, అమాయకత్వంతో ఒప్పందం కుదుర్చుకొనేవారు, మోసం లేదా పొరపాటుతో చేసిన ఒప్పందాలు చెల్లుబాటు కావు.

బీమాభిలాష లేదా బీమా ఆసక్తి ( insurable interest) అనగా ఒక వ్యక్తి డబ్బు సంపాదిస్తూ ఉన్నపుడు, అతని మీద కొందరు ఆధారపడి ఉన్నపుడు, అక్కడ బీమాభిలాష ఉంటుంది.

ఫ్రీ-లుక్ ఇన్ పీరియడ్: పాలసీదారుడు పాలసీ తీసుకున్న తరువాత, ఆ లక్షణాలు, పాలసీ టర్మ్స్ అండ్ కండిషన్స్ తనకు నచ్చకపోతే పాలసీ బాండ్ అందుకున్న 15 రోజుల లోపు రద్దు చేసుకునే అవకాశం కలదు.

01. ఈ క్రింది వానిలో ఏది నిర్బంధానికి ఉదాహరణ ?

A) రమేష్ ఫైల్ ప్రింట్ పై పరిజ్ఞానం లేకుండా ఒక కాంట్రాక్టుకి సంతకం చేయడం
B) కాంట్రాక్టు మీద సంతకం చేయకపోతే మహేష్ ని చంపుతానని రమేష్ బెదిరించడం
C) కాంట్రాక్టు పై మహేష్ సంతకం చెయ్యడానికి రమేష్ తన ప్రొఫెషనల్ పలుకుబడిని ఉపయోగించడం
D) కాంట్రాక్టు పై మహేష్ సంతకం చెయ్యడానికి రమేష్ తప్పుడు సమాచారం అందించడం B

02. ఈ క్రింది ఎంపిక లలో దేనికి రమేష్ బీమా చేయడం కుదరదు ?

A) రమేష్ ఇల్లు
B) రమేష్ భార్య
C) రమేష్ స్నేహితుడు
D) రమేష్ తల్లిదండ్రులు C

03. చెల్లుబాటు అయ్యే కాంట్రాక్టు (Valid Contract) లో క్రింది వాటిలో ఏ అంశం ప్రీమియంతో డీల్ చేస్తుంది ?

A) ఆఫర్ మరియు స్వీకృతి (Offer & Acceptance)
B) పరిగణన లేదా మూల్యం (consideration)
C) ఉచిత సమ్మతి
D) కాంట్రాక్టు కి పార్టీల సామర్ధ్యం B

04. ఎలాంటి మోసపూరిత ఉద్దేశ్యంతోనే చేయబడక పోయినా తప్పుగా ఉన్న స్టేట్ మెంట్లని __________ అనుసంధానిస్తుంది.

A) తప్పు ప్రాతినిధ్యం
B) కాంట్రిబ్యూషన్ (చందా)
C) ఆఫర్
D) ప్రాతినిధ్యం A

05. ______________ లో నేరపూరిత మైన విధానాల్లో ఇచ్చే ఒత్తిడి ఒక అంతర్భాగంగా ఉంటుంది ?

A) మోసం
B) అనుచితమైన ప్రభావం
C) నిర్బంధం
D) తప్పు C

06. జీవిత బీమా కాంట్రాక్టులకు సంబంధించి క్రింది వాటిలో ఏది వాస్తవం ?

A) అవి నోటి మాటలో ఉండే కాంట్రాక్టులు, అవి చట్టబద్ధమైన అమలుకి లోబడవు
B) అవి చట్టబద్ధమైన అమలుకి లోబడి నోటి మాటలో ఉండే కాంట్రాక్టులు
C) ఇండియన్ కాంట్రాక్టు యాక్ట్, 1872 ప్రకారం అవి ఇరు పార్టీల (బీమా సంస్థ మరియు బీమాదారు) మధ్య ఉండే కాంట్రాక్టులు
D) అవి పందెం కాసే కాంట్రాక్టులు C

07. కాంట్రాక్టు విషయంలో ఈ క్రింది వాటిలో చెల్లుబాటుకాని పరిగణన ఏది ?

A) డబ్బు
B) ఆస్తి
C) లంచం
D) నగలు C

08. ఈ క్రింది వాటిలో జీవిత బీమా కాంట్రాక్టు లోకి ప్రవేశించే అర్హత లేని వారు ఎవరు ?

A) వ్యాపార యజమాని
B) మైనర్
C) గృహిణి
D) ప్రభుత్వ ఉద్యోగి B

09. ఈ క్రింది వాటిలో 'ఉబెర్రిమా ఫెడస్' (utmost good faith) సిద్ధాంతాన్ని చూపించే చర్య ఏది ?

A) ఒక బీమా ప్రస్తావన ఫారంలో తెలిసిన వైద్య పరిస్థితులను గురించి అబద్ధం చెప్పడం
B) ఒక బీమా ప్రస్తావన ఫారంలో భౌతిక వాస్తవాల గురించి వెల్లడించక పోవడం
C) ఒక బీమా ప్రస్తావన ఫారంలో తెలిసిన భౌతిక వాస్తవాల గురించి వెల్లడించడం
D) సకాలంలో ప్రీమియం చెల్లించడం C

10. బీమా అభిలాషను దృష్టిలో పెట్టుకుంటే క్రింది వాటిలో ఏది సరికాదు ?

A) కుమారుని కోసం తండ్రి బీమా పాలసీ చేయడం
B) భార్యాభర్తలు ఒకరి కోసం మరొకరు బీమా చేయడం
C) స్నేహితులు ఒకరి కోసం మరొకరు బీమా చేయడం
D) యజమాని ఉద్యోగుల కోసం బీమా చేయడం C

11. జీవిత బీమా లో బీమాభిలాష ఎప్పుడు ఉండాలి ?

A) బీమా తీసుకునే సమయంలో
B) క్లెయిమ్ చేసే సమయంలో
C) జీవిత బీమా విషయంలో బీమాభిలాష ఉండవలసిన అవసరం లేదు
D) పాలసీ కొనుగోలు సమయంలో లేదా క్లెయిమ్ సమయంలో A

12. ఈ క్రింది నేపధ్యంలో మరణానికి ఏది దగ్గరి కారణం (proximate cause) అవుతుంది ?

అజయ్ గుర్రపు స్వారీ చేస్తుంటే క్రింద పడ్డాడు. అతడి వెన్నుపూస విరిగింది. అతడు అలాగే నీటి మడుగులో పడి ఉన్నాడు. దానితో అతనికి న్యుమోనియా వచ్చింది. అతడిని హాస్పిటల్ లో చేర్చారు. కానీ చివరికి న్యుమోనియా వలన అతడు చనిపోయాడు.

A) న్యుమోనియా
B) వెన్నుపూస విరగడం
C) గుర్రం మీద నుంచి క్రింద పడటం
D) ఆపరేషన్ B


-M.Chandrasekhar, Development Officer, LIC of India, GIDDALUR, Mobile: 98664 97149